Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"
A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots
ప్రతి శుక్రవారము ప్రకటింపబడును.

సంపుటం 5 సంచిక 15 | నెల్లూరు 12-6-36 శుక్రవారము. | సం॥ చందా 3-0-0

పూర్తి కావచ్చినది! విడుదలకేదీ కెదురు జూడుడు!!

## సతీ తులసి

నాట్యకళా కౌశలమునకు పాడి - గానమునకు అమృతపు సోన - రాజలాంఛనాలకు మార్గదర్శి - నవరసములకు హేమపాత్రి

నటీ నటులా!!
బి.ఎస్. రాజఅయ్యంగార్,
గగ్గయ్య,
మాధవపెద్ది,
పులిపాటి,
రాధాకృష్ణయ్య,
నాగరాజరావు,
దొమ్మేటి సత్యం,
జి. వెంకటరెడ్డి,
రామచంద్రరావు,
చెంచు,
పరబ్రహ్మశాస్త్రి,
దొడ్ల సుబ్బరామిరెడ్డి,
ఘంటసాల శేషాచలం,
ఆత్మకూరు సుబ్బారెడ్డి,
శ్రీరంని,
రామతిలకం,
లక్ష్మీకాంతం,
రాజ్యలక్ష్మి
కవి: కవికోకిల రాఘురెడ్డిగారు
దర్శకుడు:
చిత్రపు నరసింహారావుగారు.



జలంధరుడు: వేమూరి గగ్గయ్య

రథములు - గుర్రములు ఏనుగులు - ఒంటెల సమర్థ కోలాహలములను యాఫిలిం నందే చూడవలయును.

లెక్కకుమించిన సైన్యముతో - అసంఖ్యాకములైన రథగజ తురంగాదులతో జలంధర సార్వభౌముడు దేవలోకముపై దండెత్తుట జూచిన ఆశ్చర్యముతో మైమరతురు.

తెలుగు టాకీలకు తలమానికమై వెలయు చున్నది.

పదిహేలనుండి పాల్గొన్న బ్రహ్మాండఫిలిం.

## చందాదారులకు మనవి

నెల్లూరుపేట డివిజనుకు పురిని ఆదెయ్యగారిని, వెంకటగిరి డివిజనుకు కలపర్తి వెంకటసుబ్బయ్యగారిని పత్రిక చందాలు వసూలుచేయుటకు మా యేజెంట్లుగా నియమించినాము గనుక చందాలు వారిపుగంగా యిచ్చి అచ్చురశీదులు తీసుకోవలెను. తక్కిన చందాదారులు మనియార్డరు ద్వారా చందాలు పంపవలెను. చందాలు చెల్లించనివారికి పత్రికలు పంపబడవు.

—మేనేజరు.

జమీన్ రైతు
శుక్రవారము.
12–6–36

## అక్షరజ్ఞానులకు హెచ్చరిక.

అక్షరజ్ఞానము కలవారందరును అర్జీలు దాఖలుచేసుకొని ఓటింగు అర్హతను సంపాదించుకొనుటకు ప్రథమమున మే నెల 15 వరకు గడువు నిర్ణయింపబడి యుండెను. వ్యవధి చాలదని ప్రజల ఆందోళన జరుగగా మే నెలాఖరువరకును, మరల జూన్ 20 వరకును హెచ్చించిరి. మరల జూలై 2 వ తేది వరకు గడువు పొడుగింపబడినది. ఎన్నిమారులు పొడుగింపబడినను ఓటరులుగ చేరువారి సంఖ్య తృప్తికరముగలేదు. మొన్నటి వరకును నెల్లూరు టౌనుయందు వంద మంది మాత్రమే చేరిరన, యీ ఓటు విలువను ప్రజలింకను తెలుసుకొనసటుల స్పష్టమగుచున్నది. ఇప్పుడు అలక్ష్యముగ నున్నచో ఎన్నికలయందు చిక్కు ఏర్పడ కలదు. ప్రజలు తమ ప్రతినిధులుగ యోగ్యత కలవారిని, సమర్థులను శాసనసభలకు పంపుకొనజాలరు. రాబోవు ఎన్నికలలో కాంగ్రెసుపోటీ చేయనున్నది. ఓటుసంపాదించుకొని యున్నచో, జైలుకు పోలేమనిగాని, మోటు ఖద్దరు గుడ్డలు మోయలేమనిగాని, ద్రవ్య సహాయం చేయలేమనిగాని, తదితర కఠినమైన కాంగ్రెసు పద్ధతులను అవలంబించ జాలమని చెప్పువారందరును, తమ పవిత్రమైన ఓటిచ్చి అయినను కాంగ్రెసునకును, దేశమునకును సులభ మార్గమున సేవచేయ గలరు. ఇకన 20 రోజుల మాత్రమే గడువుకలదు. ప్రతివారును యీ విషయమై శ్రద్ధ వహించి తాము ఓటర్లుగ చేరుటకును యితరులను చేర్పించుటకును వెంటనే పూనుకొనవలెనని కోరుచున్నాము.

జిల్లా అధికారులును, రిజిస్ట్రేషను అధికారులును తాము మెప్పుడు, ఎచ్చటికి పర్యటనము సల్పెదరో ముందుగ ప్రజలకు తెలియపరచి, సాధ్యమైనంతవరకును హెచ్చుమందిని ఓటర్లుగ చేర్పించవలయునని ప్రభుత్వమువా రుత్తరువులుగావించిరి. కొందరు రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు పార్టీలుగల గ్రామములు వెళ్లినపుడు ఒకపార్టీ వారి యింటిలో విడిదిచేయుటచే ఎదిటిపార్టీవారు అర్జీలు దాఖలు చేసుకొనుటకు వీలులేక పోవుచున్నదని తెలియుచున్నది. అధికారులు యిటువంటి యిబ్బందులకు అవకాశములుకల్పింపక ఓటర్లను అత్యధిక సంఖ్యాకులుగ చేర్పించ ప్రయత్నించెదరని కోరుచున్నాము.

## జమీందారీపద్ధతి తొలగవలెను.

శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు గత నెల 31 తేదిన జరిగిన తూర్పుగోదావరి జిల్లా రైతుల మహాసభ అధ్యక్షోపన్యాసమందు జమీందారీలలో పన్నులు అపరిమితముగ నున్నవనియు, వీటిని తగ్గించుట కొక శాసన మవసరమనియు తెల్పిరి. ప్రస్తుత శిస్తు విధానము చిన్నచిన్న రైతులకు లాభకరము కాదనియు, ఆదాయమును బట్టి పన్ను విధింపబడవలెననియు సూచించిరి. వివిధ జమీందారీలలోని రకరకముల పన్నుల గురించి విన్నచో జమీందారీ రైతులు ఎటుల జీవయాత్ర గరపుచున్నారాయని ప్రతివారును ఆశ్చర్యము జెందక మానరు. ఎంతటి పాషాణ హృదయమైనను కరగకుండజాలదు. జమీందారీలలో జన్మించుటే పాపము చేసుకొనినటులగుచున్నది. పంటలు పండకపోయినప్పుడు కూడ సరియైన రెమిషనులు యిచ్చుట లేదు. ఈ హెచ్చు శిస్తులను వసూలు చేయు ఎస్టేట్లు మంచిస్థితియం దున్నవాయనిన చెప్పలు రిపేర్లేమొగవు. వసూలగు ధనమంతయు జమీందారులు ఏమి చేయుచున్నారు? ప్రజల క్షేమముకొరకును, ఎస్టేటుఅభివృద్ధికిని సద్వినియోగపరచక, ఎస్టేట్ల పరిపాలనను జవాబుదారిలేని యితరుల హస్తగత మొనర్చి భోగలాలసులై వృథా వ్యయపరచుచున్నారు.

ఒక్క ఆంధ్రరాష్ట్రమేగాదు. చెన్నరాజధానికాదు హిందూదేశ మంతటను జమీందారీ పద్ధతి నిరసించబడుచున్నది. యూనాలో గత 8 వ తేదిన 10 వేల మంది రైతులు సమావేశమై జమీందారీ పద్ధతి విషతుల్యమనియు, జమీందారీలు రద్దు చేయబడవలెనని తీర్మానము గావించిరి. ఎవరెన్ని చెప్పినను ప్రభుత్వమువారు మాత్రం యీ ప్రశ్నను ప్రస్తావనలోనికి తీసుకొనుట లేదు. రైతులు బాగుపడవలెనంటే ఈ జమీందారీ పద్ధతి సంపూర్ణముగ మారవలెను. భూమి ఆదాయమును బట్టి పన్ను నిర్ణయింపబడవలెను. ఇందులకై రైతులు సంఘములు నిర్మించుకొని నిరంతర కృషి సలుపవలెనని కోరుచున్నాము.

## శ్రీ భారతీదేవిగారి రాజీనామా.

మే నెల 30 తేదిన జరిగిన ఒంగోలు జిల్లాబోర్డు సమావేశమందు సర్. కే. వి. రెడ్డినాయుడు, ఇ. రాఘవేంద్రరావు గారలు గవర్నరులుగ నియమింపబడినందులకు అభినందించుచును, రెడ్ క్రాస్ సొసైటీకి రు 100 లు యియ్యవలెననియు వచ్చిన తీర్మానములకు బోర్డులోని కాంగ్రెసుపార్టీ సభ్యులు అనుకూలముగ ఓటు యిచ్చుటయు, శ్రీ భారతీదేవిగారొక్కరు మాత్రం ప్రతికూలముగ మాట్లాడుటయు తటస్థించెను. ఈ వ్యవహారములు ఆమె అంతరాత్మకు గిట్టక జిల్లా బోర్డు సభ్యతకు, మండల విద్యాసంఘ సభ్యతకు రాజీనామా యియ్యదలచి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారను మతికై ప్రకాశం పంతులుగారికి పంపుటలో ఆమె నిర్మల హృదయమును మేమభినందించుచున్నారము.

ఈమె రాజీనామాలు యింకను బోర్డు అధ్యక్షునకు చేరలేదుగాన సభ్యతకు రాజీనామా యివ్వలేదనే భావించవలెనని పంతులుగారు ప్రకటించుచున్నారు. కాంగ్రెసు సివిక్ బోర్డువారు జిల్లాబోర్డులలోని కాంగ్రెసు సభ్యుల ప్రవర్తనము గురించి తగు కట్టుదిట్టములు పద్ధతులు నిర్ణయించక పోవుటవలన కొందరు సభ్యులు అసభ్యముగ ప్రవర్తించుటయు, నిష్కల్మష హృదయులకు ఆవేదన కలుగుటయు సంభవించుచున్నది. ఇకమీదటనైనను యిటువంటి పరిస్థితులు జరుగకుండునటుల సివిక్‌బోర్డు వారు జాగ్రత పడవలసియున్నది.

బెంగాలు న్యాయవాదుల మహాసభయందు విచారణ లేకుండ నిర్బంధింపబడిన వారందరిని బహిరంగమున కోర్టులలో ప్రభుత్వమువారు విచారింపవలెనని తీర్మానము గావించబడెను.

**కాళహస్తి జమీన్ రైతు మహాసభ.**
**తే 9–7–36 ది కాళహస్తిలో**
ఆచార్య రంగనాయకులు అనంతశయనయ్యంగారలు. సభాధ్యక్షులు, సభాప్రారంభకులుగా నుందురు.

## వార్తలు.

బెంగాలు విప్లవాందోళన పరిహారణ చట్టముక్రింద మిడ్నపూరు వకీలు నరేంద్ర దాసుగారు పోలీసువారి యెదుట హాజరుకాలేదను నేరమునకు మేజస్ట్రేటు 6 నెలలు శిక్ష విధించగా కలకత్తా హైకోర్టు న్యాయాధిపతులు రు 25 లకు తగ్గించుచు యిటుల తెల్పిరి. "సర్వసామాన్యముగా అందరికి వుండు లోకజ్ఞానము లేకుండా మేజిస్ట్రేటులు యిటుల తీర్పులు యిచ్చుటవలన ఎవరికిని ప్రయోజనముండదు.

* * *

రష్యాదేశస్థు డొకడు మద్రాసున 11 తేదిన పోలీసువారిచే అరెస్టుచేయబడి, యీ రాష్ట్రమునుండి వెడలిపోవలయునని వుత్తరువు చేయబడెను. ఈ వుత్తరువును ఉల్లంఘించినందులకు మరల అరెస్టు చేయబడెను.

* * *

ఈ దినం సాయంకాలము జిల్లా ఎడ్యుకేషనల్ కౌన్సిలు అధ్యక్షులుగ ఎం. ఎ. అబ్బాయి నాయుడుగారు ఏకగ్రీవముగ ఎన్నుకొనబడిరి.

♦ ♦ ♦

కానూరి వెంకటా చలపతయ్యగారు 10 తేదిన బందరులో దివంగతులైరి.

♦ ♦ ♦

రాబోవు కాంగ్రెసు ఒక గ్రామమున జరుపవలయునని మహాత్ముడు కోరుచున్నారు.

## నెల్లూరు తాలూకాలో ఓటర్లను చేర్చుటలో యిబ్బందులు

శ్రీయుత గండవరపు రామమారెడ్డిగారి విధమున తెలుపుచున్నారు.

నెల్లూరుతాలూకా కరణాలుదారువారు అర్జు ప్రశ్నలు వేసి, ఆక్షేపణలు కల్పించి, దరఖాస్తులను సరిగ్గా పుచ్చుకోకుండా వచ్చినవారికి అనవసరంగా యిబ్బంది కలుగజేయుచున్నారు. పేదూరులోని పార్టీ గ్రామంలో ఒకపార్టీకి చెందిన మునసబ్ గారి పేరపై నిద్రపోతూవుంటే రెండవ పార్టీవారాయింటికి రావట్లు కొడవలూరులో జరిగిన రైతుల మీటింగులో వీరి చర్యలు ఖండింపబడినాయి.

## ఒంగోలు యువజన మహాసభ తీర్మానాలు

1-6-36 తేది ఒంగోలులో జరిగిన యువజన మహాసభలో క్రింది తీర్మానాలు కావించబడ్డాయి.

(1) శ్రీయుత కమలా నెహ్రూ, డా॥ అన్సారి, మోచర్ల రామచంద్రరావు గారల మరణమునకు సానుభూతి తెల్పుట, (2) బోసుగారి నిర్బంధమును నిరసించుట, (3) దేశాభ్యుదయమునకు సామ్యవాద సిద్ధాంతములపై ఆధారపడిన ప్రభుత్వ నిర్మాణము అవసరమని, (4) పదవీ స్వీకరణము కూడదని, సామ్యవాద సిద్ధిలో దాక్షిణ్య మిమిడియున్నదని ఉగ్గమూర్తిగారి వ్రుపన్యాసమందిన (6) అసెంబ్లీ కూలీ పంపకపుబిల్లు సందర్భమున మోడిగారి నవరణకు కాంగ్రెసువారి వైఖరి నిరసించుట, (7) నిర్మాణవిధానము యేర్పరచుటకు వుపసంఘము నిర్మించుట, (8) కొడ్డవరం కామేశ్వరరావు గారధ్యక్షులుగాను, కొచిన సుబ్బారావుగా రుపాధ్యక్షులుగను కార్యదర్శులు, కార్యనిర్వాహకవర్గ యితర సభ్యుల ఎన్నికలు.

—(స్వ. విలేఖరి.)

### ఇనుమపూరు రైతురక్షణ సంఘము.

ఇనుమపూరు గ్రామమున రైతురక్షణ సంఘము స్థాపింపబడినది. అధ్యక్షుడు ముట్టుమూడి ఆదిశేషారెడ్డిగారు; కార్యదర్శులు బస్వారెడ్డి శంకరయ్య, మాకెలపాటి శంకరరెడ్డిగారలు; సభ్యులు 10 మందివరకు కలరు. ఇరిగేషన్, పంచాయతి బోర్డులు, నీటిపారుదల, వ్యవసాయ పద్ధతులు మొదలగు విషయములలో బోర్డు కృషిచేయును.

### నెల్లూరుజిల్లా కాంగ్రెస్‌సంఘ మీటింగు

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ సంఘంవారు యీనెల 15 ది సా॥ 4 గంటలకు జిల్లా కార్యాలయమందు సమావేశమై ఈ క్రింది విషయములను చర్చించెదరు. సభ్యులెల్లరును తప్పక విచ్చేయగోరెద

చర్చనీయాంశములు:—

(1) కార్మికులకు, కర్షకుల కుండుకున్న సంబంధములనుగూర్చి కార్యదర్శిగారి నివేదిక. (2) అభ్యర్థులకు ఓటర్లను చేర్పించుటలో అధికారుల వలన ఇబ్బందులు. ఎలెక్షన్ సబ్ కమిటీవారి కార్యక్రమములు, (4) ఈ సంవత్సరం జిల్లాయందలి రైతులపైన జమాబంది ఆఫీసర్లు విధించినట్టి ఎక్స్‌ట్రావసూళ్లు, (5) యింకా కార్యదర్శి తెల్పు ఇతర విషయములు.

గండవరపు హనుమారెడ్డి,
ప్రధాన కార్యదర్శి.

### మైపాడులో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ బ్రాంచి ఆఫీసు.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము యొక్క బ్రాంచి ఆఫీసు నెల్లూరు తాలూకా మైపాడు గ్రామమున యేర్పాటు చేయబడినది. పూర్తి వృత్తాంతముల క్రింది అడ్రసుకు వ్రాయవలెను.

గం॥ హనుమారెడ్డి,
కార్యదర్శి,
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము, మైపాడు.

## జమీందారీలు రద్దు చేయవలెను

యానాం రైతుల ప్రకటన.

యానాంలో యీనెల 8 తేదీన 10 వేలమంది రైతులు సమావేశమై జమీందారీ పద్ధతి వినతుల్యమనియు, జమీందారీలు రద్దుచేయబడ వలెననియు తీర్మానము గావించిరి.

భారత జాతీయ మహాసభలో రైతు సంస్థలకు ప్రాతినిధ్య ముండవలెనని మరొక తీర్మానము గావించబడెను.

## ముత్యాల గంపలగూడెంలో

అక్రమ సెస్సులు తొలిగాయి.

గంపలగూడెం ఎస్టేటులో యిదివరకు మహాసూల్‌దారీ, మంజూదారీ అనెడి రెండు విధాల అక్రమ సెస్సుల వసూలు చేయుచుండిరి. ఇటీవల సదరు రెండు సెస్సులు పూర్తిగా తొలగింపబడినవి.

—బెజవాడవాసి.

## పర్లాకిమిడి సెటల్ మెంటు

రెవిన్యూబోర్డుకు రివిజన్ పెటిషన్

పర్లాకిమిడి ఎస్టేటు సెటల్ మెంటు జరిగి స్పెషల్ రెవిన్యూ ఆఫీసరువారు శిస్తులను 100 కి 100 హెచ్చించిరి. యిందునుగురించి ల్యాండు రెవిన్యూ సెటిల్ మెంటు కమీషనరు గారికి రయితులు అపీలు చేసుకొనగా 100 కి 12½ వంతులు కన్న హెచ్చుచేయ కూడదని తీర్పుయిచ్చిరి. ఈ తీర్పుపై ఎస్టేటువారు రెవిన్యూ బోర్డుకు రివిజన్ పెటిషన్ పెట్టిరి. 9,10 తేదులలో విచారణజరిగెను. రైతుల తరపున వెంకటరామ శాస్త్రి, జగన్నాథరావుగారు వాదించిరి. రాజాగారి తరపున యల్.యిస్. వీరరాఘవయ్యగారు వాదించిరి. తీర్పు యింకను చెప్పబడలేదు.

చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షుని ఎన్నిక జూలై 4 తేది జరుగును. కాంగ్రెసు అభ్యర్థి యింకను నియమింపబడలేదు.

(12 పేజీ తరువాయి)

సంబంధించిన 20 కేసులకు సంఘముల జరిపించెను. 8 నెలలు 2 రాత్రి పాఠశాలలు యీసాధులకై జరుపబడినవి. 60 ఫిర్యాదు సభలు జరిగినవి. 1 సంవత్సరం చిల్లర వస్తువులు గుడ్డల అంగడి జరిగినది. ఆ కేసులకు ఇండ్లస్థలాలు లభించినవి యీసాదుల స్వరాజ్యాన్ని అనగా పేదలకు ఉపయోగమైన అవసరమైన పేదలే అధికారముగల స్వరాజాన్ని కోరుచు తీర్మానించిరి. కాంగ్రెసుతో సంపూర్ణ సానుభూతి చూపుచు కాంగ్రెసు సిద్ధాంతముల నగీకరించిరి. వారికి లోబడి పనిచేయుట కొప్పుకొనిరి.

సోదరులారా! కాయకష్టముచేసి మీవంటివారుందరు ఏకముగుండు. ప్రపంచమంతయు మీ యాధీనమున నుండగలదు.

ఫ్రాన్సులో సమ్మె ఫలితంగా కార్మికుల వేతనములు 100 35 వంతులు హెచ్చింపబడెను.

♦ ♦ ♦

సుప్రసిద్ధ గుజరాతు కాంగ్రెసు నాయకుడగు అబ్బాస్ తెయాబ్జీగారు 9 తేది ముసోరిలో హృదయ విచ్ఛేదము వలన దివంగతులైరి.

♦ ♦ ♦

అసెంబ్లీ సమావేశము ఆగష్టు 31 తేదినుండి అక్టోబరు మధ్యవరకు జరుగును.


నకలు మందును చూచి మోసపోకుడు.
40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.




తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును పార్శ్వపు, నొప్పుల బాధలను, పొట్ట పోగొట్టును, బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును. దద్దును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.



# మిషన్ సున్నము

కట్టు సున్నము 100 కుంట అడుగులు (6 బండ్లు) రు. 8—0—0
పూత సున్నము „ „ „ „ „ 8—8—0
బండి 1 కి 24 కుంచ బుట్టలు లేక 16⅔ కుంట అడుగులు.

మిషన్‌యున్న శ్రేష్ఠమని ఇంజనీర్లున్ను దానిని వాడినవారున్ను ఇచ్చిన వందలకొలది సర్టిఫికేట్లను మా ఆఫీసునొద్ద జూడవచ్చును.

పొడిసున్నము పుట్టి 1 కి కట్టు రు 5—12—0 పూత రు 6—0—0.
మీ ఖరా కుంచముతో కొలిపించుకొనుడు.

సర్టిఫికేట్లను ఇచ్చిన మరి కొందరిపేర్లు.

1. మహంకాళి రామకృష్ణయ్యగారు, 2. చతుర్వేదుల సుబ్బయ్యగారు, 3. గంటా వెంకయ్యగారు, 4. యస్. గోకొండపేలుగారు, 5. యె. సుందరరాజన్ గారు.

ధనలక్ష్మి అండ్ కంపెని, నెల్లూరు.





## నల్లత్రాచు

కాటువేసి విషము క్రక్కినా యింక నా విషానికి విరుగుడు లేదు.

నల్ల త్రాచుకంటెనే-మానవునకు నిరుత్సాహము కలిగించు నీరసము. త్రాచు విషమునకు విరుగుడు లేకున్న లేకపోవచ్చు గాని మానవుని నీరసమునకు—నిస్సత్తువకు అదృష్టవశాత్తు విరుగుడున్నది. అది అమృత సేవనము.

మానవుని ఆవరించు నిస్సత్తువను పారద్రోలి,
ఉత్సాహము జీవితోత్సాహము నిచ్చునది
"అమృత"

శేషశాయిటరం, మద్రాసు. ఏజెంట్లు: శీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.

